9

# “ఇప్పుడు మనము ఏమిచేయాలి?”

## (యోహాను 15)

*“తండ్రి నన్ను ఏలాగు ప్రేమించెనో నేనును మిమ్మును ఆలాగు ప్రేమించితిని; నా ప్రేమయందు నిలిచి యుండుడి. నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనిన యెడల నా ప్రేమయందు నిలిచియుందురు ... నేను మిమ్మును ప్రేమించిన ప్రకారము, మీ రొకనినొకడు ప్రేమించవలెననుటయే నా ఆజ్ఞ, తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువానికంటె ఎక్కువైన ప్రేమ గలవాడెవడును లేడు. నేను మీకాజ్ఞాపించు వాటిని చేసినయెడల, మీరు నా స్నేహితులైయుందురు. మీరు ఒకనినొకడు ప్రేమింపవలెనని యీ సంగతులు మీకు ఆజ్ఞాపించుచున్నాను (9–17 వచనాలు).*

గొప్ప కష్టము సంభవించినట్లు భావించితే – నీవు ప్రియముగా ప్రేమించువారికి ఒక కఠినమైన పరిస్థితి నీవు వెళ్లిపోయిన తరువాత వారికి కల్గితే ఎలా ఆ పరిస్థితిని ఎదిరించాలో దారి చూపవలసిన పరిస్థితి వచ్చియుండి ఉండవచ్చు. వారికి నీవు ఏమి బోధించియుండే వాడివి? వారికి ఎదురొచ్చిన కష్ట సమయాలలో వారికి సహాయము చేయుటకు నీవు ఏమి చెప్పియుండేవాడివి?

గురువారం రాత్రి మేడగదిలో అపొస్తలులతో ఆయనను చీకటిలో బంధించుట, శుక్రవారము ఉదయము మరియు మధ్యాహ్నము సిలువవేయుట అనే భయంకరమైనవి జరుగవలసియున్నవి. వాటిని ఎదుర్కొనుటకు ఆయన తన అపొస్తలులను సిద్ధపరచు చుండెను. వెంటనే అవి వారిని దుఃఖములో ముంచి యుండవచ్చును. ఈ శోకములకు వారిని నలగగొట్టే శక్తి కల్గియుండెను. వారి యజమాని మరియు ప్రభువు వారిని విడిచిపెట్టి ఆయన తండ్రియొద్దకు వెళ్ళాడని వారు చివరిగా తెలుసుకున్నప్పుడు, వారి ఒంటరి తనపు అనుభవము ఆపత్కరమైన ప్రభావమును కల్గియుండియుండవచ్చును. వారికి తెలిసిన లోకమును అపవాది తలక్రిందులు చేసియుండవచ్చును. వారిని ఈ కష్టపు అనుభవాల ద్వారా క్షేమముగా తీసికెళ్లతానని యేసు వారికి ఏమి చెప్పియున్నాడు?

యోహాను 15:9–17లో, ఆయన అపొస్తలుల ముందున్న దిగ్భ్రమపు గాబరా నుండి యేసు నెమ్మాదిగా వారిని నడిపించుచున్నట్లు మనము చూస్తాము. వారి ముక్కలైన లోకమును ఏరుకునే సమయం వచ్చినప్పుడు వారు ఉపయోగించుకొనుటకు బ్రతికియుండనిచ్చే సామానుల పెట్టెను ఆయన వారికి ఇచ్చాడు.

### ఆయన ప్రేమను జ్ఞప్తికి తెచ్చుకో

*మొదట, ఆయన వారిని ఎంత ప్రేమించెనో దానిని ఆలోచించుటకు వారిని ప్రోద్భలము చేశాడు.* “తండ్రి నన్ను ఏలాగు ప్రేమించెనో నేనును మిమ్మును ఆలాగు ప్రేమించితిని; నా ప్రేమయందు నిలిచియుండుడి” (15:9) అని ముందుగా వారికి చెప్పాడు. ఆయన ఆజ్ఞలలో నిలిచియుండుటవలన వారు ఆయన ప్రేమలో నిలిచియుండగలరు. “తన స్నేహితుల కొరకు తన ప్రాణముపెట్టు వాని కంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు” (15:13) అని ఇంకనూ

చెప్పాడు. ఆయన వారి కొరకు చనిపోయినది చూచిన తరువాత, ఇది ఆయన వారి కొరకు ఇచ్చిన గొప్ప బహుమానమని వారు అర్థము చేసుకొని ఉంటారు.

### ఆయన ఆజ్ఞలకు విధేయులవ్వండి

*రెండవది, ఆయన మాటలకు విధేయులవ్వాలని వారికి చెప్పాడు.* విధేయత శిష్యరికమునకు ఎల్లప్పుడు మార్గమైయుంది. ఆయనను అనుసరించువారిపట్ల ఆయనకు గల ప్రేమనుబట్టి శ్రేష్ఠమైనవాటిని యిచ్చాడు. ఆయన ఏమైయున్నాడో అందులో, ఆయన ప్రేమించే కృపలో, ఆయన వారికి అనుగ్రహించిన దానిలో వారు నిలిచియుండాలని కోరాడు. "నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనినయెడల నా ప్రేమయందు నిలిచియుందురు" (15:10).

### ఆయన స్నేహితులుగా ఉండుడి

*మూడవది, వారు ఆయన స్నేహితులని జ్ఞాపకము చేసుకొమని ఆయన వారికి చెప్పాడు.* ఆయన ఏమి చేయుచుండెనో దానిలో వారిని పాలిభాగస్తులుగా చేశాడు. "నేను మీకాజ్ఞాపించువాటిని చేసిన యెడల, మీరు నా స్నేహితులైయుందురు. ఇక మిమ్ములను దాసులని పిలువక, ... స్నేహితులని పిలుచుచున్నాను, ఎందుకనగా నేను నా తండ్రివలన వినిన సంగతులన్నిటిని మీకు తెలియజేసితిని" (15:14, 15). ఈ లోకము కొరకైన గొప్ప పథకమును తండ్రి యేసుకు తెలియజేశాడు. తిరిగి యేసు అపొస్తలులను ఆ పథకములోనికి తెచ్చి, ఆయన ఏమిచేయాలనుంటున్నాడో అది వారికి తెలియజేసియున్నాడు. ఇప్పుడు పథకములోని గొప్ప ఫలమును వారి కొరకు తెచ్చుటకు సిద్ధపడ్డాడు. ఎల్లప్పటికి ఉండు నిర్దేశక సూత్రమైయున్న గొప్పదైన పథకములో వారు ఆయన స్నేహితులు మరియు భాగ స్వాములైయుండిరి.

### ఫలించుడి

*నాల్గవది, వారు ఫలించుటకు ఆయన వారిని ఎన్నుకొనెనని జ్ఞాపకము చేసికొనవలెను అని ఆయన వారికి చెప్పాడు.* వారు వ్యక్తిగతముగా ఎన్నుకోబడినవారు. ఆయన వారియందు నమ్మిక ఉంచాడు, మరియు ఆయన వారిమీద ఆధారపడియుండెనని చెప్పాడు. "మీరు నన్ను ఏర్పరచుకొనలేదు; మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో ఆది ఆయన మీకనుగ్రహించునట్లు మీరు వెళ్లి ఫలించుటకును, మీ ఫలము నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరచు కొని నియమించితిని, ..." (15:16). వారు మిగిలిన కాలము లోకములో వారు ఫలించవలసియుండెను. లోకమునకు వీరు అవసరము. ఆయన ఫలాలు ఫలించువారిగా ఈ లోకంలో ఆయన పనిమీద ఉండుటకు యేసుకు కూడ వారు అవసరము.

### ఆయన నామములో ప్రార్థించుడి

*ఐదవది, ఆయన నామములో తండ్రికి ప్రార్థించుటను జ్ఞాపకముంచుకొనమని వారికి చెప్పాడు.* "మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీకనుగ్రహించును" (15:16) అని ఆయన చెప్పాడు. ఆయన పని చేయుటకు ఏది అవసరమో దానిని పొందుటకు

ఆయన నామము మరియు అధికారమును ఉపయోగించుకొనుటకు తండ్రితో ప్రత్యక్ష క్రమ పరంపరను యేసు వారికి ఏర్పాటు చేశాడు.

తండ్రికి ప్రార్థించే సామర్థ్యమును వారికి ఇస్తానని అపొస్తలులకు తెలియజేస్తున్నాడు. ఆయన వారి ప్రార్థనలను తండ్రి సింహాసనమువద్దకు తీసుకెళ్ళే గొప్ప మధ్యవర్తిగా పనిచేస్తానని వారికి వాగ్దానము చేశాడు.

## ఒకరినొకరు ప్రేమించుడి

*ఆరవది, ఒకరినొకరు ప్రేమించుకొనుడని, వారికి చెప్పాడు.* "మీరు ఒకని నొకడు ప్రేమింపవలెనని యీ సంగతులను మీ కాజ్ఞాపించుచున్నాను" (15:17). ఆయన ఆజ్ఞయొక్క బలమును మనము చూస్తాము. ఆయన కుటుంబము కలిసి ఉండుటకు అది మిక్కిలిగా అవసరమైయుండెను. అపొస్తలులు గొప్ప సంగతులు చేయవలసియుండెను – లోకము వారిని మిక్కిలిగా భంగపరచినప్పుడు సహితము బ్రదికియుండాలి – అపొస్తలులు గొప్ప కార్యములు చేయగలరు – మరియు జీవించియుండి లోకము వారికి చెడు చెసినప్పటికి – వారు ఒకరినొకరు ప్రేమించాలి.

ప్రభువు వారికి ఆజ్ఞను మాత్రమే కాదు గాని ఒక ఉదా॥ కూడ వారికిచ్చియున్నాడు. ఆయన వారిని ప్రేమించినట్లే వారు ఒకరి నొకరు ప్రేమించాలి: "మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను" (13:34). సరిగా ఒకరినొకరు ఎలా ప్రేమించాలో యేసు వారికి చూపించియుండెను. వారి చుట్టునున్నవారికి వారి ఒకరి కొరకు ఒకరు ప్రేమ కన్పించియుండాలి. ఎవరైనా వారిని కలిసినప్పుడు అది కన్పించాలి (13:35).

మిక్కిలి చెడు వచ్చినప్పుడు, మనకు ఏమి అవసరము?

- మనము ప్రేమించబడిన వారమని మనము తెలుసుకోవాలి.
- యేసుక్రీస్తుకు విధేయత ప్రాముఖ్యం అని మనము తెలుసుకోవాలి.
- మనకు ఉన్నతమైన పిలుపు ఉన్నదని మనము గుర్తు చేసుకోవాలి.
- మనము ఉన్నతమైన పనిలో భాగస్వాములమని తెలుసుకోవాలి.
- దేవుడు మన ప్రార్థనలకు జవాబిస్తాడనే నమ్మిక కల్గియుండాలి.
- మనము ఒక కుటుంబముగా వచ్చే దేనినైనా సంబాళించగలమని విశ్వాసించాలి.

ఈ అభయములను రక్షకుడు అపొస్తలులకు ఇచ్చియున్నాడు. ఆయనందించు ప్రోత్సాహకరమైన ప్రతి పదము వారికి అవసరము. వారి హృదయంలోని ఈ మాట లలో యేసుయొక్క నిర్బంధము, దెబ్బలు, మరియు సిలువను వారు ఎదుర్కొని ముందుకు పోగలరు. వారి మనస్సులోని యేసు బోధలతో, వెంటనే మరియు తర్వాత వచ్చు హింసలను వారు సహింపగలరు. ఆయన అనుచరులు ఈ ప్రోత్సాహకరమైన మాటలను ఆయనయందు అంతమువరకు నిలువుకోవాలి.

## ముగింపు

రెండవ మార్గంలో, అపొస్తలులకివ్వబడిన యేసు మాటలు ఆశ్చర్యమైన అభయమును అపొస్తలులకు అలాగే మనకు కూడ కలుగజేస్తాయి. మనకు కష్టాలువచ్చినప్పుడు మనము వాటిని గుర్తు చేసుకుంటాము. వరద వలె కష్టములు మన మీదికి వచ్చునప్పుడు మనము ఏమి చేయాగలము? యేసు అపొస్తలులకు చెప్పినట్లే మనకు చెప్తున్నాడు: యేసు మనకొరకు చూపిన ప్రేమమీద మనము కేంద్రీకరించాలి, మనలను మనము ఎడతెగని విధేయతకు అప్పగించుకోవాలి, మన ఉన్నతమైన పిలుపును జ్ఞాపకంచేసుకోవాలి, యేసు పనిలో భాగస్వామ్యమును గుర్తించాలి, ఆయన నామంలో దేవునికి ప్రార్థించాలి, మరియు ఒకరినొకరము ప్రేమించుకోవాలి. ఈ విధమైన విశ్వాసపు పని ఈ లోకమును జయిస్తుంది.

---

*"ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. మనము కూడ సహోదరుల నిమిత్తము ప్రాణము పెట్ట బద్ధులమైయున్నాము. ఈ లోకపు జీవనోపాధిగలవాడై యుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు అతనియెడల ఎంతమాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యెలాగు నిలుచును? చిన్న పిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము. ఇందువలన మనము సత్యసంబంధులమని యెరుగుదుము. దేవుడు మన హృదయములకంటె అధికుడై, సమస్తమును ఎరిగియున్నాడు గనుక మన హృదయము ఏయే విషయములలో మనయందు దోషారోపణ చేయునో ఆయా విషయములలో ఆయన యెదుట మన హృదయములను సమ్మతిపరచుకొందుము" (1 యోహాను 3:16-20).*